# పాలకూర సీతాలత

# ఘోష

ఆ రాత్రి రైల్వే క్లబ్ నుంచి రోజూ కంటే కొంచెం ఆలస్యంగా ఇంటికి వచ్చారు మకరధ్వజరావు గారు. బట్టలు మార్చుకుంటూ టైము చూస్తే పదిన్నర గంటలు అయ్యింది. పనివాడు పరాత్పరం వచ్చి—

"భోజనం వడ్డించెయ్యనా?" అన్నాడు.

"ఆ.. కాళ్లు కడుక్కుని వస్తాను. వడ్డించెయ్యి.. అన్నట్లు, అబ్బాయి భోజనం చేసి పడుకున్నాడా?" అడిగేరు.

"అవునండి. ఈ సాయంత్రం వచ్చినప్పటి నుంచీ ధుమధుమలాడుతూనే ఉన్నారు. భోజనం కూడా చెయ్యలేదు. ఎనిమిది గంటలకే తనగదిలోకి వెళ్ళి తలుపు వేసుకుని పడుకున్నారు." అన్నాడు.

"ఎందుకని?"

"ఏమోనండి.."

"వాడిని లేపుతాను. ఇద్దరం కలిసే భోజనం చేస్తాం.." అన్నారు మకరధ్వజరావు గారు.

"వద్దయ్య..డిస్టర్బ్ చెయ్యవద్దని గట్టిగా చెప్పారు."

మాట్లాడకుండా వెళ్ళి డైనింగ్ టేబుల్ ముందు కూర్చున్నారు. పరాత్పరం వడ్డిస్తే ఏదో తిన్నారు. కొడుకు భోజనం చెయ్యలేదన్న విషయం ముల్లులా బాధిస్తోంది. చేతులు కడుక్కుని సోఫాలో కూర్చున్నారు.

"మీకు ఇయ్యమని అబ్బాయిగారు ఒక ఉత్తరం ఇచ్చారు.." అన్నాడు పరాత్పరం.

"నాకు.. ఉత్తరమా.." ఆశ్చర్యపోయారు.

తలూపాడు పరాత్పరం.

"ఆ విషయం ఏదైనా రేపు ఉదయం మాట్లాడ వచ్చు కదా? ఉత్తరం ఎందుకు?"

"ఏమో! నాకేం తెలుసండీ?.."

"ఉత్తరం తీసుకురా.."

ఉత్తరం తీసుకురావడానికి లోపలకు వెళ్లాడు పరాత్పరం.

మకరధ్వజరావుగారు రైల్వేలో టికెట్ ఎగ్జామినర్‌గా పని చేస్తున్నారు. వయసు యాభై సంవత్సరాలు. ఈ వయసులో కూడా ఉత్సాహంగా క్లబ్‌లో ఆటలు ఆడతారు. ఆయన పెళ్ళి చేసుకున్న నాలుగు సంవత్సరాలకే భార్య పోయింది, ఒక కొడుకుని కని. రెండో పెళ్ళి జోలికి పోకుండా కొడుకుని ప్రేమతో పెంచారు.

ఆయన కొడుకు అశ్వఘోష్ ఇప్పుడు మంచి ఆఫీసర్. ఆకర్షణీయమైన జీతం తెచ్చుకుంటున్నాడు.

ఆడ దిక్కులేని ఆ ఇంట్లో పరాత్పరం గత ఇరవై సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. వంట, వార్పు వాడే చేస్తాడు. తండ్రీ కొడుకుల్ని కని పెట్టుకుని ఉంటాడు. మకరధ్వజరావు గారు కూడా వాడిని బాగా చూసుకుంటారు. అందుకే ఇన్ని సంవత్సరాలయినా ఆ ఇంటిని విడిచి పెట్ట లేదు పరాత్పరం.

"ఇదిగోండి.. ఉత్తరం" అంటూ ఒక ఉత్తరం ఆయన చేతిలో పెట్టి లోపలకు వెళ్లిపోయాడు పరాత్పరం.

ఉత్తరం కొంచెం పెద్దదిగా వుంది. ఒకే ఇంట్లో వుంటూ ఈ ఉత్తరాలు ఎందుకు? అంత అర్జంటుగా రాత్రికి రాత్రే తను తెలుసుకోవల్సిన విషయం ఏమిటి? ఉత్తరం చదవ నారంభించాడు.

"పూజ్యులైన నాన్నగారికి—

అశ్వఘోష్ నమస్కారములు. ఒకే ఇంట్లో వుంటూ ఈ ఉత్తరం ఏమిటా అని ఆశ్చర్యపోతున్నారు కదూ?.. ఒక్కొక్కసారి మనిషి ఎదురుగా నిబడి మాట్లాడలేని విషయాలు వుంటాయి. అప్పుడు ఇలా ఉత్తరం ద్వారా మనసు విప్పి చెప్పవచ్చు. అందుకే ఈ ఉత్తరం.

మీరంటే నాకు అపారమైన గౌరవం వుంది. మీరంటే చెప్పలేనంత ఇష్టం నాకు. అమ్మ ముఖం ఫోటోలో చూడటం తప్ప నాకు గుర్తు లేదు. ఆలోటు లేకుండా మీరు నన్ను పెంచారు. నా గురించి ఎన్ని కష్టాలు పడ్డారో నేను ఎరుగను కాని ఊహించుకోగలను. ఒళ్లో కూర్చోపెట్టుకుని మీరు కథలు చెప్పడం, దగ్గరుండి నాకు చదువులో తెలియని విషయాలు ఒక్కొక్కటీ అరటి పండు వలిచి పెట్టినట్లు చెప్పడం. నేను స్కూలు నుంచి రావడం అరగంట ఆలస్యం అయినా తల్లడిల్లి పోవడం, నాకు ఒంట్లో బాగో లేకపోతే మీరు డ్యూటీకి వెళ్లడం మానేసి నన్నే కనిపెట్టుకుని వుండటం, నేను ఏది కావాలని అడిగినా వెంటనే కొని తెచ్చి నన్ను సంతోష పెట్టడం, నా ఆనందాన్నే మీరు మీ ఆనందంగా భావించడం, నేను ప్రతి సంవత్సరం ఫస్టుక్లాసులో ప్యాసుఅవుతుంటే మీ కళ్లు గర్వంగా మెరవడం, నాకు ఉద్యోగం వచ్చినప్పుడు మీరు ఎంతో సంబర పడి పోవడం — ఇవన్నీ నాకు బాగా గుర్తున్నాయి.

ఇంత మంచి మనసు వున్న తండ్రులు ఈ లోకంలో చాలా అరుదు. మిమ్మల్ని తండ్రిగా పొందగల్గిన నేను చాలా అదృష్టంతుడనని అనుకుంటూ వుంటాను. నాకు మీలో నచ్చని గుణం ఒకటీ లేదు.. కానీ..

నేను ఈ ఉద్యోగంలో చేరాకా మీరంటే కొద్దిగా చిన్న చూపు ఏర్పడింది. అది ఒక కన్న తండ్రిపై కొడుక్కి ఏర్పడ్డది కాదు. లంచగొండి ఉద్యోగిపై అవినీతి నిరోధక శాఖలో పని చేస్తున్న ఆఫీసరుకు ఏర్పడ్డది. ఈ పాటికి నా ఉద్దేశ్యం కొద్దిగా మీకు అర్థం అయి వుండాలి. వివరంగా చెప్తాను.

మీరు ఉద్యోగంలో గడిపిన ప్రతీరోజూ ఎంతో కొంత సొమ్ము అన్యాయంగా తీసుకుంటూ వచ్చారు. మీరు పడుతున్న శ్రమకి ప్రభుత్వం వారు ఇస్తున్న సొమ్ముకాక ప్రతి ప్రయాణీకుడి దగ్గర్నుంచీ ఎంతో కొంత గుంజుతూ వచ్చారు. నాకు ఊహ తెలిసినప్పట్నుంచీ ఈ విషయం గ్రహించాను. కానీ అప్పట్లో ఈ విషయం గురించి మాట్లాడేందుకు ధైర్యం చెయ్యలేదు. ధైర్యం చెయ్యగల వయసు కూడా కాదు.

కానీ ఇప్పుడు?.. నేనొక బాధ్యత గల ఉద్యోగిని. అది కూడా ఇలా తప్పుదారిలో నడుస్తున్న అవినీతి పరుల ఆటలు కట్టించ వల్సిన బాధ్యత నాది. మీ మీద నాకు ఎవరు కంప్లయింట్ చెయ్యనందు వల్ల ఉద్యోగ ధర్మంగా మిమ్మల్ని ఏమీ చెయ్యలేను. కానీ అవినీతి నిరోధక శాఖలో నీతి వంతుడైన ఒక ఉద్యోగి యొక్క తండ్రి అవినీతి పరుడన్న విషయం అనుక్షణం నా ఎదలో ముల్లుగా బాధిస్తుంటుంది. ఆ బాధ రోజు రోజుకీ పెరిగి పోతోంది. దాన్ని భరించలేక, పెద్దవారైన మీకు ఎదురు చెప్ప లేక ఈ ఉత్తరం రాస్తున్నాను.

నిజం చెప్పండి.. గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పండి మొత్తం మీ సర్వీసులో న్యాయంగా సంపాదించినది ఎక్కువా లేక అన్యాయంగా సంపాదించినది ఎక్కువా?.. నాఉద్దేశ్యంలో రెండోదే ఎక్కువ. నా అభిప్రాయం తప్పుకావడానికి వీలు లేదు.. నిజమే కదూ?.. నేను చెప్పిన దానిలో అసత్యంగానీ అతిశయోక్తిగానీ ఎంత మాత్రం లేవు కదూ!

**నిజం చెప్పండి... గుండెల మీద చెయ్యివేసుకుని చెప్పండి. మొత్తం మీ సర్వీసులో న్యాయంగా సంపాదించినది ఎక్కువా లేక అన్యాయంగా సంపాదించింది ఎక్కువా?... నా వుద్దేశ్యంలో రెండోదే ఎక్కువ. నా అభిప్రాయం తప్పు కావడానికి వీలులేదు. నిజమే... కదూ? నేను చెప్పిన దాంట్లో అసత్యం ఎంత మాత్రం లేదు కదూ?**

అత్యవసరంగా ప్రయాణం పడుతుంది. వాళ్లు మీ దగ్గరకు వస్తారు. ఒక సీటు గానీ బర్త్‌గానీ కావాలంటారు. అప్పుడు మీరు నీతిగా ప్రవర్తించారా? సీట్లు గానీ ఖాళీగానే వున్నా ఆ విషయం చెప్పరు. 'నో' అంటారు. అయినా వాళ్లు మిమ్మల్ని విడిచి పెట్టరు. 'సార్.. సార్.. అర్జంటుగా బయలు దేర వల్సి వచ్చింది.. ఒక్క బెర్తు..'' అంటూ మీ ప్రాణాలు తోడేస్తారు.

జేబులోంచి పది కాగితమో, ఇరవై కాగితమో యథా శక్తి బయటకు తీసి మీకు చూపిస్తారు. దాంతో మీరు అయస్కాంతంకి ఆకర్షింప బడ్డ ఇనుప ముక్కలా ఆకర్షింప బడి, చిరు నవ్వు వులుముకుని ఆ సొమ్ము తీసుకుంటారు. వాళ్ల పని చేస్తారు. ఇదొక్కటే కాదు.. ఇంకా ఎన్నో రకాలుగా కూడా ప్రవర్తిస్తారు. ఏదో వంక పెట్టి ఫైను కట్టమని ఫాల్సు రిసీటు ఇయ్యడం, లగేజీకి టిక్కట్లు రాయకుండా కొంత సొమ్ము సొంతం చేసుకోవడం,— ఇంకా ఎన్ని రకాలో.. నాకంటే మీకు బాగా తెలుసు. ఎందుకీ సొమ్ము? అన్యాయంగా ఒకడి పొట్టకొట్టి సంపాదించిన ఈ సొమ్ము వల్ల మనం భోగాలు సమకూర్చుకోగలం గానీ అందు వల్ల సుఖం మాత్రం పూజ్యం. ఇది తలుచుకున్నపుడల్లా నా మనసులో చీదరపుడుతుంది. మీరంటే అసహ్యం వేస్తుంది. అగ్నిలో పడుతున్న మిడుత లాగ విలవిల లాడి పోతాను. ఈత రాని వాడిని సముద్రంలోకి తోసినట్లు అల్లల్లాడి పోతాను. అయితే నేను ఏం చెయ్యాలి? ఈ మానసిక సంక్షోభం నుంచి బయట పడే దారి ఏది? మీలాంటి పెద్దవారికి నేను ఏరకంగా నచ్చ చెప్పాలి? 'గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించిన' చందాన నేను చెప్తే మీరు ఏమనుకుంటారు? మీరు 'నో' అంటే నేను ఇంకా ఎక్కువ బాధ పడి పోతాను. ఎన్నో సంవత్సరాలుగా వచ్చిన అలవాటు అంత త్వరగా మానుకోవడం కష్ట తరం అని నేను ఎరుగుదును. కుక్క తోక వంకర ఎంత ప్రయత్నించినా తిన్నగా కాదు. కనుక నేను చెప్పిన తర్వాత కూడా మీరు నా మాటకు విలువ ఇయ్యక పోతే అప్పుడు నా పరిస్థితి ఎలా వుంటుంది? అందుకే.. ఒక నిర్ణయం చేసుకున్నాను. అది మీకు బాధ కల్గించవచ్చు. మీకు బాధకలగడమే నాకు కావాలి. అందుకే ఈ నిర్ణయం.

మీరు ఈ ఉత్తరం చదువుతున్న ఈ పాటికి నేను ఈ లోకం విడిచి పెట్టి వుంటాను. ఆగండి.. ఈ వాక్యం చదివి గాబరాగా లేచి పోయి ఉత్తరాన్ని పక్కకు విసిరి కొట్టి నా శవం చూడడానికి లేవకండి.. మీరు నా శవం చూడడానికి గానీ, తాకడానికి గానీ వీలు లేదు..

ఇది నా కోరిక. అప్పుడే నాకు మనశ్శాంతి లభిస్తుంది. ఇప్పుడు ఆలోచించుకోండి.. నా ఆత్మకు శాంతి లభింప చేస్తారా లేదా అన్న విషయం. మీ గురించి ఎంతగానో ?చించి మీరు మారగల పద్ధతి ఇదొక్కటే అని నిర్ణయించుకున్నాను. నా కన్న తండ్రి నీతి పరుడు కావడం అవినీతి నిరోధక శాఖలో పని చేస్తున్న అధికారిగా నాకు గర్వ కారణం. కానీ ఆ గర్వం నాకు నేను చచ్చిపోయినా తరవాతే లభిస్తుంది. అందుకు బాధ లేదు. నేను చని పోయినా కూడా మీరు మారక పోతే నా చావుకి ప్రయోజనం లేదు. అలా జరగనియ్యకండి. నాచావుకి ఒక

ఉపయోగం వుండాలి. నా మరణం తర్వాత మీరు పూర్తిగా మారి పోవాలి. అన్యాయపు ఆర్జన వైపు మీ మనసు ఒగ్గ కూడదు. ఏమంటారు?

ఇది నేను ఆవేశంలో చేసుకున్న ఒకరోజు నిర్ణయం కాదు. అందుకే ఈ నిర్ణయంలో తొందర పాటు లేదు. చాలా రోజులుగా ఈ విషయం గురించి నాలో నేను మథన పడుతూ ఇదొక్కటే సరైన మార్గం అని నిర్ణయించు కున్నాను.

ఈ ఉత్తరం రాస్తున్నప్పుడు టైము రాత్రి ఏడు గంటలు అయ్యింది. ఫానుకి ఉరి పోసుకునేందుకు ఏర్పాట్లు అన్నీ జరిగి పోయాయి. ఈ ఉత్తరం పూర్తిచేసి పరాత్పరంకి ఇచ్చి మీరు క్లబ్ నుంచి వచ్చాకా మీ చేతికి ఇయ్యమని చెప్పడం, ఆ తర్వాత గది తలుపులు మూసుకుని, మెడకు తాడు బిగించుకుని.. మహా అయితే ఒక రెండు లేక మూడు నిముషాలు నరక యాతన అనుభవిస్తాను. ఆ తర్వాత అంతా సుఖమే. ఒక అవినీతి పరుడి కొడుకుగా వుండను కనుక నాకు బోలెడు తృప్తి. నా ఆత్మకు శాంతి లభించాలంటే మీరు నా గది తలుపులు బద్దలు కొట్టి నా శవాన్ని చూడటం గానీ, నా శవాన్ని తాకడం గాని జరగ కూడదు. మరొకసారి మిమ్మల్ని కోరుతున్నాను. నా ఆఖరి కోరిక మన్నిస్తారు కదూ?

మళ్లీ జన్మ అంటూ వుంటే మళ్లీ మీకే కొడుకుగా పుట్టాలని ఆ భగవంతుడిని కోరుకుంటాను. ఎందుకంటే తండ్రిగా మిమ్మల్ని గౌర విస్తాను కనుక. ప్రేమిస్తాను కనుక. కానీ మళ్లీ జన్మలో మీరు నీతి వంతుడుగా వుండాలని కూడా అదే దేముడ్ని కోరుతాను. ఎందుకంటే ఒక అవినీతి పరుడైన ఉద్యోగి అయిన మిమ్మల్ని అసహ్యించుకుంటున్నాను కనుక.

తెల్ల ఆవుకు నల్ల ఆవు పుడుతుంది. లేదా నల్ల ఆవుకి తెల్ల ఆవు పుడుతుంది. నీతి పరుడు కి అవినీతి పరుడు పుట్టొచ్చు. లేదా అవినీతి పరుడికి నీతి పరుడు పుట్టొచ్చు. ఇలా జరగడం వల్లనే కదా మన ఇంట్లో ముసలం పుట్టింది. ఇలా జరగ కుండా వుంటే ఏ బాధా వుండేది కాదు. మీరు నీతి వంతుడైతే నేను ఇలా చావాల్సిన అవసరం వచ్చేది కాదు. లేదా నేను కూడా అవి నీతి పరుడినే అయ్యివుంటే మీరు చెస్తున్నది తప్పు అని నాకు అన్పించి వుండేది కాదు కనుక అప్పుడు ఈ బలవ స్మరణం వుండేది కాదు.

బాధ పడుతున్నారా?.. నిజమే.. బాధ పడుతూనే వుంటారు. కొడుకు మరణం ఏ తండ్రిని కదిల్చి వెయ్యదు? మీరు ఎంతగా బాధ పడితే అంత ఎక్కువ సంతోషిస్తాను నేను. ఎందుకంటే మీరు చేసిన పాపాలకు ఇది ప్రాయశ్చిత్తం. మీరు అలా తప్పుదారిలో నడవటం వల్లనే నేను చచ్చి పోయానన్న విషయం మీకు బాగా గుర్తు వుండాలి. అందుకే మీరు ఎక్కువగా బాధ పడాలి. అలా గయితే ఇక రేపట్నుంచి మీరు ఆతప్పు చెయ్యరు. మీ శేష జీవితం నీతి పరులుగా గడుపుతారు. అప్పుడే నా మరణం వల్ల ఒక ఉపయోగం కలిగినట్లు.


నేను కూడా బాధపడుతున్నాను. ఒక అమృత మూర్తి వంటి కన్న తండ్రికి దూరం అవుతున్నందుకు. ఈ ఉత్తరం రాయడం పూర్తి అయిన తరువాత మనస్ఫూర్తిగా మీ ఫోటో ముందు నిలబడి మీకు దణ్ణం పెడతాను. నన్ను ఎంతో అనురాగంతో పెంచి ఇంత వాడిని చేసినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటాను. మీలోనే అమ్మను చూసుకున్నాను. కనుక మీకు దణ్ణం పెడితే చాలు, తల్లిదండ్రులిద్దర్నీ నేను గౌరవించినట్లే అవుతుంది.

పుట్టిన ప్రతి వ్యక్తి గిట్టక మానడు. కొంచెం ముందు లేదా కొంచెం వెనుక.. అంతే అందుకే నేను ఈ చావు గురించి అంతగా బాధ పడడం లేదు. చూశారా, చిన్న వయసులోనే వేదాంతం జీర్ణించుకున్నందు వల్ల ఎంతలాభం వుందో! నేను చని పోయేకా మీరు తప్పకుండా నీతి వం తుడవుతారు. ప్రజల్ని డబ్బు కోసం పీడించని ఒక మంచి రైల్వే ఉద్యోగి అవుతారు. అది నేను చూడలేనన్నదే నా బెంగ తప్ప నా చావు గురించి కాదు. నా ఆత్మ్ మీలోని మార్పు చూసి తప్పక, సంతోషిస్తుందిలేండి.

నా ఆత్మ శాంతి కోసం నేను కోరిన చివరి కోరిక తీరుస్తారు కదూ.. అదే నా శవాన్ని చూడక పోవడం, తాకక పోవడం. చివరి సారిగా కన్న తండ్రికి ఈ కొడుకు చేస్తున్న మనః పూర్వకమైన వందనం అందుకోండి.

ఇట్లు,
మీలోని మార్పుకి అనుక్షణం తపించి పోతున్న
అశ్వఘోష్

మకర ధ్వజరావుగారి కళ్లు నిప్పు బడ్డాయి. చెప్పలేనంత నీరసం ఆవహించింది. గుండెలు రెట్టింపు వేగంతో కొట్టుకున్నాయి. గొంతు మూగ బోయింది. కళ్ళు తిరిగాయి. ఆవేశంతో లేచి కొడుకు శవాన్ని చూడ బోయి కొడుకు పెట్టిన షరుతుకి ఇక ఏమీ చెయ్యలేక చేతులు కట్టేసినట్లు కావడంతో కూర్చుండి పోయారు. తలను రెండు చేతుల తోనూ పట్టుకుని కళ్లు.



"ఏముంది ? బాబుగారు భోజనం చేశాకా మీరు ఇమ్మన్న ఉత్తరం ఇచ్చాను. దాన్ని చదువుకుని ఆయన నిద్ర పోయారు.

"అంతేనా?" నిరాశగా అన్నాడు అశ్వ ఘోష్.

"ఆ ఉత్తరం చదివాకా మీరు చెప్పినట్లు ఆయన్ను మాట్లాడించడానికి ప్రయత్నించాను. కాని ఆయన ఏమీ మాట్లాడలేదు.

" అయితే ఆయనలో మార్పు.."

తప్పకుండా వచ్చి ఉండాలి. ఆయన్ను నేను గమనించాను. ఉత్తరం చదవగానే బాగా డీలా పడి పోయారు. ఆయన ముఖంలో కలవరం కొట్టొచ్చినట్లు కన్పించింది. నోరు విప్పి పైకి చెప్పలేదుకానీ ఆయన బాగా బాధ పడ్డారు. మీ గది తలుపు దగ్గరకు వచ్చి కొంచెం సేపు అక్కడే కూలబడి పోయారు.. ఆ సమయంలో మీరు చక్కగా నిద్ర పోతూ వుండొచ్చు.." అన్నాడు పరాత్పరం.

ఆనందంగా తల పంకించాడు అశ్వఘోష్.

"ఏమోరా!.. నాన్నగారు నిద్ర లేచాకా నాతో మాట్లాడిన తర్వాతే నా పథకం పారి నందుకు ఆనందించగలను.."

'మీ ఉపాయంలో ఏ అపాయం లేదు.. అది పారివుండక పోవచ్చునన్న ఆలోచనే అనవసరం.

"సరే.. కొంచెం కాఫీ ఇయ్యి."

పరాత్పరం లేచి వెళ్లాడు. కాఫీ తయారు చేసి తెచ్చాడు.

పేపరు చూస్తూ కూర్చున్నాడు అశ్వ ఘోష్. టైమ్ ఎనిమిది గంటలు అయ్యింది. నాన్నగారు ఈ పాటికి నిద్ర లేవల్సింది.. ఆలస్యంగా పడుకున్నందు వల్ల మెళకువరాలేదా? అనుకున్నాడు.

పరాత్పరాన్ని పిల్చి — "నాన్న గారిని లేపు" అన్నాడు.

మకరధ్వజరావు గార్ని లేపడానికి పరాత్పరం వెళ్లాడు. ఒక నిముషం తర్వాత గాభరాగా పరుగున వచ్చాడు.

"బాబుగారు నిద్ర లేవటం లేదు.." అన్నాడు కంగారుగా.

చదువుతున్న పేపరు క్రింద పడేసి ఆదుర్దాగా తండ్రి దగ్గరకు వెళ్లాడు అశ్వఘోష్

తండ్రి శరీరం చల్లగా తగిలింది చేతికి. నాడ ఆడటం లేదు. అశ్వఘోష్ ముఖం చిన్న బోయింది.

"నాకు కంగారుగా వుంది.. డాక్టర్ని పిలు.." అన్నాడు.

వీళ్ళ ఇంటికి నాలుగిళ్ళ అవతలే వుంటాడు ఒక డాక్టర్.. ఆయన వచ్చి చూశాడు..

"సారి..ఆయన చనిపోయారు.." అన్నాడు.

కత్తి వాటుకి నెత్తురు చుక్క లేదు అశ్వ ఘోష్ ముఖంలో.. ఎలా జరిగిందిది?..

మంచం ప్రక్కగా పడివున్న ఖాళీ నిద్ర మాత్రల సీసా కన్పించింది.

"దీన్నిండా టాబ్లట్లు వుండేవా?" అన్నాడు డాక్టర్.

అవునని చెప్పాడు పరాత్పరం.

"అవన్నీ ఒకేసారి మింగి ఆత్మ హత్య చేసుకున్నారన్న మాట.. ఎందుకని?" అన్నాడు డాక్టర్.

అశ్వఘోష్ జవాబు చెప్పలేక పోయాడు.

తండ్రి తల పక్కగా ఒక కాగితం కనిపించింది అశ్వఘోష్‌కి. తీసి చూశాడు.

అది ఒక ఉత్తరం. చదివేడు అశ్వఘోష్.

"పరాత్పరం —

లంచాలు తినడం తప్పు అని తెలిసినా నేను ఆ తప్పు చేశాను. దానికి ఇంత పెద్ద శిక్ష పడుతుందని ఏనాడూ ఊహించలేదు. ఊహించి వుంటే ఆ తప్పు చేసేవాడిని కాను. నాకు ఇప్పుడు కను విప్పు కలిగింది.

అయినా ఏం లాభం? పోయిన కొడుకు తిరిగి వస్తాడా? రేపటి నుంచి నిజాయితీగా బ్రతికినా నాకొడుకు చూస్తాడా?— అందుకే విరక్తి కలిగి ఆత్మ హత్య చేసుకుంటున్నాను. నాకొడుకు శవం పక్కనే నాశవం దహనం చెయ్యాలి. ఇన్నాళ్ళ నన్ను కనిపెట్టుకుని వున్నందుకు బీరువాలో దాచిన 5 వేలు నువ్వు తీసుకో.

నా ఆస్తి అంతా ప్రభుత్వానికి చెందాలి. నా లాయర్ మిత్రుడు లంబోదరంకి ఈ ఉత్తరం చూపించు. ఈ ఆస్తిని ప్రభుత్వానికి అప్పగించే పని వాడు చేస్తాడు.

నా ఆత్మ హత్యకు ఎవరూ బాధ్యులు కారు..".

—ఇట్లు
మకరధ్వజరావు

"నాన్నా.." అంటూ దిక్కులు పిక్కటిల్లేలా అరిచాడు.

అతని కళ్లు వర్షించాయి. గుండెల్ని ఎవరో పిండినట్లు అయ్యింది.


తండ్రి పాదాల మీద పడి ఏడుస్తున్నాడు.

కానీ.. కానీ..


అతని ఘోష వల్ల ప్రయోజనం ఏమిటి??

*


బెదిరింపు




మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!





చర్మ రోగం సోకిందా?



ఉపశమనం కల్గించే లిచెన్‌సా స్కిన్ అయింటు మెంటు నిరపాయకరంగా, శీఘ్ర నివారణ కలిగిస్తుంది.

రుజువు చేయబడిన 6 మందులుతో కూడిన నిరపాయకరమగు నాజూకైన ములాము అమోఘంగా పనిచేస్తుంది చర్మరోగాలకు, కోతలకు, వుండ్లకు....మరియు మొటిమలకు, చమటకాయలకు పొడుపుడుకాయలకు!

చర్మరోగాలు కన్పించీ కన్పించడంతోటే నిరపాయకరమైన శీఘ్ర నివారణకు లిచెన్‌సా వెంటనే ఉపయోగించండి.




లిచెన్‌సా
స్కిన్ అయింటు మెంటు

6 TG BR